# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

గురువారం | 16 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 11







## ప్రతీ చెరువును అధునీకరిస్తాం

### నీటి నిల్వలకు అధిక ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

7 లో



# నాణ్యమైన భోజనం ఇవ్వండి



జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడలోని ఎల్బీఎస్ నగర్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య నగరపాలక ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్.. ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానాలపై సమగ్రంగా తనిఖీ చేశారు.

-విజయవాడ, మనంబ్యూరో

- మధ్యాహ్న భోజన పథకం అమలుపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదు
- పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టీకరణ

6 లో




### ట్రాఫిక్ పోలీసులకు 'వేగ జ్యూయలర్స్'

# భారీ విరాళం

- 200 మూవబుల్ స్టాపర్స్ అందజేత
- రోడ్డు ప్రమాదాల నివారణకు ఇవి ఎంతగానో దోహదపడతాయి
- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- ట్రాఫిక్ డైవర్షన్లు, బందోబస్తుల సమయంలో పోలీసులకు వెసులుబాటు
- సామాజిక బాధ్యతగా ముందుకొచ్చిన వేగ జ్యూయలర్స్ యాజమాన్యం

- (గుంటూరు జిల్లా,మనం న్యూస్)

# భూగర్భ జలాల పెరుగుదలకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

8 లో



# మూడవసారి తెలుగు మహిళ అధ్యక్షురాలిగా పసుపులేటి



▸ టీడీపీలో చురుకైన, నిబద్ధత కలిగిన కార్యకర్తగా గుర్తింపు

▸ పార్టీ ఆవిర్భావం నుంచి ఆమె కుటుంబం టీడీపీతోనే

మైలవరం, ఏప్రిల్ 15 మనం న్యూస్: స్థానిక మండల తెలుగు మహిళ అధ్యక్షురాలిగా మూడవసారి పసుపులేటి రేణుక నియమితులయ్యారు. చంద్రాల గ్రామంలో జరిగిన టీడీపీ మండల సమావేశంలో ప్రకటించారు. అన్న నందమూరి తారక రామారావుపై అభిమానంతో ఆమె కుటుంబం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ లోనే ఉన్నారు. తెలుగుదేశం పార్టీ రెండు సార్లు వార్డు మెంబర్ గా ఒకసారి ఎంపీటీసీగా పార్టీ అవకాశం కల్పించింది. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న రేణుక కు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలుగు మహిళ అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ తమ కుటుంబం మొదటి నుంచి టీడీపీలో కొనసాగుతూ సేవలందిస్తుందని చెప్పారు. తన సేవలను, నిబద్ధతను గుర్తించి పదవి కట్టబెట్టడం సంతోషంగా ఉందన్నారు. మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తానని ఆమె అన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు, స్థానిక నాయకులకు రేణుక కృతజ్ఞతలు తెలిపారు.

# యువత క్రీడల్లో రాణించి దివిసీమ ఖ్యాతి పెంచాలి

▸ మండలి బుద్ధ ప్రసాద్



కోడూరు (మనం న్యూస్)ః యువత క్రీడల్లో రాణించి దివిసీమ ఖ్యాతి పెంచాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కోడూరులో జనసేన పార్టీ నాయకుడు బచ్చు వెంకటేష్ ఆధ్వర్యంలో కోడూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని అభినందించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా దివిసీమకు ఖ్యాతి తెచ్చిన గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నేటితరంలో జల క్రీడల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి పతకాలు అందిస్తున్న దివిసీమ బాలిక నాగిడి గాయత్రి స్ఫూర్తితో యువత తమకు నచ్చిన క్రీడలో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. యువతకు శారీరక ఆరోగ్యాన్ని, మానసిక వికాసాన్ని కలిగించే క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన జనసేన నాయకుడు బచ్చు వెంకటేష్ ప్రశంసనీయులు అని ఎమ్మెల్యే అభినందించారు. పోటీలకు కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక మండలాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఎమ్మెల్యే ప్రోత్సహించారు. జయాపజయాలను క్రీడా స్ఫూర్తితో తీసుకొని స్నేహపూర్వక వాతావరణంలో టోర్నమెంట్ నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, సొసైటీ చైర్మన్ పూతబోయిన కరుణ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు బడే భావన్నారాయణ, నాయకులు బచ్చు రాజా, వేణు, బచ్చు పూర్ణచంద్రరావు, ముద్దినేని చంద్రరావు, కాగిత రామారావు, యర్రంశెట్టి దామోదర్, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), సిద్దినేని అశోక్ నాయుడు, జరుగు పోతురాజు, అప్పికట్ల వినోద్, బడే కృష్ణ, పూతబోయిన రత్నకుమార్, జరుగు కిరణ్, బడే సాయిబాబు, కడవకొల్లు శ్రీను, అప్పికట్ల శ్రీను పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్ మొదటి బహుమతి కమతం ఇమ్మానియేల్ రూ.30వేలు, రెండో బహుమతి శ్రవణం వెంకటేశ్వరమ్మ, హరికృష్ణ జ్ఞాపకార్థం రూ.15వేలు, మూడవ బహుమతి కోడూరు షటిల్ ఫ్రెండ్స్ రూ.10వేలు, మాన్ ఆఫ్ ది సిరీస్ రూ.3,116, బెస్ట్ బ్యాట్స్ మాన్, బెస్ట్ బౌలర్ బహుమతులు అప్పికట్ల అనూక్ అందించనున్నట్లు వెంకటేష్ వివరించారు.

# ప్రతిష్టాత్మంగా చేపట్టిన అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

▸▸ భోజనం చేయడానికి వచ్చిన ప్రజలకు స్వయంగా వడ్డించిన వసంత

మైలవరం, ఏప్రిల్ 15 మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ ను నియోజకవర్గం స్థానిక పట్టణంలో శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లాంచనంగా ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం శాసనసభ్యులు భోజనం చేయడానికి వచ్చిన ప్రజలకు స్వయంగా వడ్డించి తరువాత వారు కూడా ప్రజలలో మమేకమై వారితో కలిసి భోజనం చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పేదవారికి పట్టెడు అన్నం పెట్టి వారి కడుపు నింపడానికి అని గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు అని అన్నారు. కానీ తరువాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు పట్టెడన్నం పెట్టడాన్ని చూసి ఓర్వలేక కక్ష పూర్వకంగా క్యాంటీన్లు మూత వేసినారు. ఆ పేదల ఉసురు తగిలి 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయి ప్రభుత్వం కోల్పోయి 11 రెడ్డి అయినారు అని అన్నారు.



# భావితరాల భవిష్యత్తుకు భరోసా 'అమరావతి'



▸▸ 'యువగళం'తో వెలుగులోకి లోకేష్ సమర్థత

▸▸ కష్టపడిన టీడీపీ కార్యకర్తలకు తొలి ప్రాధాన్యత

▸▸ పారదర్శకంగా పార్టీ కమిటీ పదవుల భర్తీ

▸▸ ఏపీ రాజధానిపై సైకో జగన్ విషప్రచారం

▸▸ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

▸▸ చంద్రాలలో మండల టీడీపీ సమావేశం

మైలవరం, ఏప్రిల్ 15 (మనం న్యూస్)ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భావితరాల భవిష్యత్తుకు భరోసాగా అమరావతి రాజధాని నిలుస్తుందని, మన బిడ్డల జీవితాలు మన అమరావతితో మరింత బాగుపడతాయని, అమరావతి అంటే ఐదు కోట్ల ఆంధ్రుల ఎమోషన్ అని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మండలంలో చంద్రాల గ్రామం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్, అన్న ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ 'అమరావతి రాజధాని ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల సెంటిమెంట్. దీన్ని అపహాస్యం చేస్తూ సైకో జగన్మోహన్ రెడ్డి 'మావిగన్' అంటూ వికృత చేష్టలకు దిగుతున్నాడు. అతని ఐదేళ్ల విధ్వంస పాలనలో రాష్ట్రం 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయింది. మళ్ళీ ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడతానికి జగన్ మోహన్ రెడ్డి చూస్తున్నాడు. అతని చర్యలను ప్రజలందరూ పార్టీలకు అతీతంగా తిప్పికొట్టాలి. ఇప్పటికే రెండు సార్లు మనం అభివృద్ధి చెందిన రాజధాని నగరాలు కోల్పోయాం. ఈ సారి అమరావతిని అభివృద్ధి చేసుకుంటున్నాం. ఇది ఇలానే కొనసాగాలంటే కూటమి ప్రభుత్వం మరో రెండు దశాబ్దాలు అధికారంలో ఉండాలి. ఇందుకు ప్రజలంతా కూటమికి అండగా ఉండాలి. యువగళం పాదయాత్రతో తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ సమర్థవంతమైన నాయకత్వ పటిమ వెలుగులోకి వచ్చింది. అసాధారణ ప్రతిభా పాటవాలు ఆయన సొంతం. మానవత్వం మూర్తీ భవించిన మంచి మనసు లోకేష్ కి ఉంది. ఆయన నాయకత్వ లక్షణాలు స్వయంగా చూసిన ప్రధాని మోడీ మూడు సార్లు లోకేష్ ని కుటుంబంతో ఢిల్లీకి పిలిపించి అభినందించారు. తెలుగుదేశం పార్టీని లోకేష్ నడిపిస్తున్న తీరు స్ఫూర్తిదాయకం. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తలకే తొలి ప్రాధాన్యత. పార్టీ పట్ల అంకిత భావంతో పని చేస్తే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ కమిటీలను సీనియర్ నేతల పర్యవేక్షణలో గ్రామ, మండల నాయకుల ఏకాభిప్రాయంతో ఎంతో పారదర్శకంగా నియమించాం. రాజకీయాలు అంటే ప్రజాసేవే. సంకుచిత మనస్తత్వం విడనాడి ఆదర్శంగా ప్రజలకు సేవలందించాలి. ప్రజలకు, పార్టీ శ్రేణులకు మార్గదర్శిగా నిలబడాలి. నాయకత్వ ప్రతిభను చాటుకోవాలి. అసూయ, అహంకారం, రాగద్వేషాలు త్యజించాలి. మై టీడీపీ యాప్ ను అందరూ మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలి. పార్టీ, ప్రభుత్వ సమాచారం అంతా అందులో ఉంటుంది. నేరుగా పార్టీ అధిష్టానంతో కూడా కనెక్ట్ కావచ్చు. ఈ యాప్ ప్రతి టీడీపీ కుటుంబ సభ్యుడు కలిగి ఉండే విధంగా ప్రోత్సహించాలి. 75 ఏళ్ల వయస్సులో సీఎం చంద్రబాబు కష్టపడుతు ఉన్నారు. తెలుగు జాతి ప్రజల ఆత్మగౌరవం కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ తెలుగుదేశాన్ని స్థాపిస్తే, తెలుగు ప్రజలు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అమరావతి అభివృద్ధితో పాటు ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులు కూడా పరుగులు పెడుతున్నాయి. మరోపక్క సంక్షేమ పథకాలు కూడా లోటు లేకుండా అమలు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వ పాలనలో ఏపీ సమగ్రాభివృద్ధి తథ్యం.' అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తుల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

- పేదోడికి పట్టెడన్నం పెడుతున్న కూటమి ప్రభుత్వం
- ఆకలితో ఎవ్వరూ అలమటించరాదన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం
- అన్నక్యాంటీన్‌కు రూ.5 లక్షల విరాళం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం, ఏప్రిల్ 15 మనం న్యూస్:** పేదోళ్లకు కూటమి ప్రభుత్వం పట్టెడన్నం పెడుతోందని, అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేస్తున్నారని, ఆకలితో ఎవ్వరూ అలమటించ రాదన్నదే ఆయన ప్రధాన ధ్యేయమని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్ను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ప్రారంభించారు. గ్రామస్తులు, కార్మికులు, నాయకులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. అన్నాక్యాంటీన్కు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రూ.5లక్షల విరాళం ప్రకటించారు. మరో రూ.1 లక్షను చెక్కురూపంలో తెదేపా నేతల మిత్రుల బృందం సుకవాసి శ్రీహరి, ఈమని మురళీకృష్ణ, మన్నం వెంకట్రామయ్య చౌదరి, ధనేకుల శ్రీకాంత్ విరాళంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి అందజేశారు. తొలుత అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ 'పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరచుకోవడంతో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే అన్నక్యాంటీన్ల వ్యవస్థను పునఃప్రారంభించింది. పథకాలన్నింటిలో అన్నక్యాంటీన్ బృహత్తర పథకం. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు అన్నక్యాంటీన్లకు శ్రీకారం చుట్టారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి పేదోళ్ల కడుపునింపే అన్న క్యాంటీన్లు తీసివేసి 11 రెడ్డి అయ్యాడు. అప్పట్లో వైసీపీలో ఎమ్మెల్యేగా తను ఉన్నప్పటికీ అన్నక్యాంటీన్ నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలిగించలేదు. అప్పట్లో అన్నక్యాంటీన్ను ముందుండి నడిపించిన తెదేపా నేత ప్రస్తుతం ఏ.ఎం.సి డైరెక్టర్ చేబ్రోలు రాజుకు అభినందనలు. నియోజక వర్గంలో అత్యధిక జనసాంద్రత ఉన్న కొండపల్లి, జెఎన్ఎన్యూఆర్ఎం కాలనీలలో మరో రెండు అన్నక్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. దీనిపై సీఎం దృష్టికి తీసుకెళ్లాను. వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు వచ్చేవారు, చిరు వ్యాపారులు, కార్మికులు, నిరుద్యోగులు, వలస కూలీలు ఇలా ఎందరో సంతృప్తిగా ఆహారాన్ని ఆరగిస్తున్నారు. గ్యాస్ ఇబ్బందులతో చిన్న హోటళ్లు ప్రస్తుతం తెరచుకోని పరిస్థితుల్లో ఎందరికో అన్న క్యాంటీన్లు అండగా నిలుస్తున్నాయి. కార్మికులు, కూలీలు, గ్రామీణులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే ఏ ఒక్కరూ ఆకలితో ఉండరాదు. ఒక్కొక్కరికి మూడు పూటలా ఆహారం అందించేందుకు ఖర్చు రూ.90లు అవుతుండగా కేవలం రూ.15 వసూలు చేస్తూ మిగిలిన రూ.75 ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తోంది. ఒక్కో అన్న క్యాంటీన్లో సగటున రోజుకు 1,013 మంది చేసే భోజనాలకు రూ.26,250 ఖర్చు అవుతోంది. 207 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. ఇప్పుడు కొత్తగా 62 క్యాంటీన్లను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంతో మరింత మందికి ఆహారం అందుతుంది. రుచి, శుచితో పాటు నాణ్యతతో కూడిన ఆహారం అన్న క్యాంటీన్లలో అందుబాటులో ఉంటుంది. అన్న క్యాంటీన్లలో మెనూ. ఇక్కడ ప్రతి రోజు ఉదయం కేవలం రూ.5లకే అల్పాహారంగా ఇడ్లీ, పూరి, ఉప్మా , పొంగల్ వీటిలో ఏదైనా ఒకటి అందుబాటులో ఉంటుంది. మధ్యాహ్నం, రాత్రి భోనాల్లో వైట్ రైస్, కూర, పప్పు/సాంబారు, పెరుగు పచ్చడి మెనూతో కేవలం రూ.5లకే వడ్డిస్తారు. అన్న క్యాంటీన్లో ఉదయం 7.30 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 3గంటల వరకు భోజనం, తిరిగి రాత్రి 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు రాత్రి పూట భోజనం అందిస్తారు. ప్రతి క్యాంటీన్లో ఉదయం పూట అల్పాహారం 200 మంది, మధ్యాహ్నం 300 మంది, రాత్రి పూట 300 మంది భోజనం చేయవచ్చు.' అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నేతల సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మైలవరం, ఏప్రిల్ 15 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏపీ మంత్రి నారా లోకేష్ ని, రాష్ట్ర అధికార ప్రతినిధిగా స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ని నియమించడంతో పట్టణంలో తెదేపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అన్న కాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చేత కేకులు కట్ చేయించారు. బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు కి, మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తూ పార్టీ కమిటీల నియామకాలు జరిగాయని అన్నారు. రాష్ట్ర కమిటీ 185 మందిలో ఒకనిగా తనకు అప్పగించిన బాధ్యతలు సమర్ధవంతంగా నెరవేర్చుతూ, తెలుగుదేశం పార్టీని స్థాయిలో మరింత బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పి కొడతానని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 15 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీలో అత్యంత కీలకమైన పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ నియమితులయ్యారు. జగ్గయ్యపేట శాసనసభ్యులుగా మూడుసార్లు విజయ దుందుభి మోగించిన ఎమ్మెల్యే రాజగోపాల్ తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారిగా సేవలను అందించారు. జగ్గయ్యపేట కాంగ్రెస్ పార్టీని ఓడించటం సాధ్యం కాదు అనుకున్న తరుణంలో తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన శ్రీరాం రాజగోపాల్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటను బద్దలు కొట్టి తొలిసారి 2009,2014 లలో వరుసగా శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు.2019 ఎన్నికలలో ఓటమి చవిచూసిన మరల 2024 ఎన్నికలలో విజయం సాధించి నియోజకవర్గంలో తన సత్తాను చాటారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యునిగా అలానే పలు కమిటీలలో సభ్యునిగా రాజగోపాల్ సేవలను అందించారు. పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహిస్తూ పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారాచంద్రబాబు, యువనేత నారా లోకేష్ ల మన్ననలను పొందారు. బుధవారం ప్రకటించిన తెలుగుదేశం పార్టీ కమిటీలో పోలిట్ బ్యూరో సభ్యులుగా ఎమ్మెల్యే రాజగోపాల్ ఎంపిక కావడం పట్ల నియోజకవర్గంలో కార్యకర్తల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. తమ నేత కి పార్టీలో తగిన గుర్తింపు లభించిందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ రాజగోపాల్ మాట్లాడుతూ పార్టీలో తనను పోలిట్ బ్యూరో సభ్యులుగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు యువనేత నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఉన్నతికి కృషి చేస్తానని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షునిగా తొండపు దశరథ జనార్ధన్



**జగ్గయ్యపేట, ఏప్రి ల్15మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా జగ్గయ్యపేటకు చెందిన తొండపు దశరథ జనార్ధన్ నియమితులయ్యారు. తొండపు దశరథ జనార్ధన్ తెలుగుదేశం పార్టీ హయాం లో పలు కీలక పదవులను నిర్వహించారు. సొసైటీ అధ్యక్షునిగా, జడ్పిటిసి గా, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ గా, ఆప్కాబ్ చైర్మన్ గా, నాప్ క్యాబ్ అధ్యక్షునిగా సేవలను అందించారు .అలానే తెలుగుదేశం పార్టీలో అత్యంత కీలకమైన పొలిట్ బ్యూరో సభ్యునిగా, పార్టీ కార్యాలయ కార్యదర్శిగా సేవలను అందించారు.చంద్రబాబుకు అత్యంత సన్నిహితమైన వ్యక్తిగా తొండెపు దశరథ జనార్ధన్ పేరుపొందారు. బుధవారం ప్రకటించిన తెలుగుదేశం పార్టీ కార్యవర్గంలో జాతీయ ఉపాధ్యక్షుడిగా తొండపు దశరథ జనార్ధన్ నియమితులు కావడం పట్ల జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 2029లో తెలుగుదేశం పార్టీని మరల అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యం:జాతీయ ఉపాధ్యక్షులు టీ డి జనార్ధన్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ సారథ్యంలో 20 29 లో రాష్ట్రంలో మరలా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావటమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన తొండపు దశరథ జనార్ధన్ తెలిపారు. పార్టీ అప్పచెప్పిన ఏ పనినైనా తూచా తప్పకుండా పాటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ల ఆధ్వర్యంలో వారి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీని రాష్ట్రంలో, జాతీయస్థాయిలో మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. జాతీయ ఉపాధ్యక్షునిగా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ లకు దశరథ జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన



మైలవరం ఏప్రిల్ 15 మనం న్యూస్: స్థానిక మండలం వెల్వాడం గ్రామం లో చోటుచేసుకున్న ఘటన, గ్రామం లోని కొత్తపేటలో 15 రోజులుగా మంచినీళ్లు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు. పంచాయతీ సెక్రెటరీ కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేసిన మహిళలు, సెక్రటరీ నిర్మించుకుంటున్న ఇంటికి నీళ్లు సమృద్ధిగా వెళ్తున్నాయని మాకు తాగడానికి నీళ్లు రావడం లేదంటూ ఆరోపణ చేస్తూ నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన తెలిపారు.

## ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో
# రహదారి భద్రత పై అవగాహన సదస్సు



జగ్గయ్యపేట, ఏప్రిల్15 మనం న్యూస్: వాహనదారులకు రహదారి భద్రత నియమాలు ట్రాఫిక్ నిబంధనలు గురించి ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డీసీపీ షెరీన్ బేగం ఆదేశాల మేరకు జగ్గయ్యపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గరికపాడు చెక్పోస్ట్ వద్ద ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వాహనదారులకు రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు గురించి ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావువివరంగా అవగాహన కల్పిం చారు. హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, సీటు బెల్ట్ వినియోగం, వేగ పరిమితులను పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచనలు ఇచ్చారు. అలాగే మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని తెలియ చేస్తూ.గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరించి, వాటి కారణాలు మరియు నివారణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకూ సహకరించాలని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

## భోగ్యం రాములు కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే




మైలవరం, ఏప్రిల్ 15 మనం న్యూస్: స్థానిక మండలం లోని సీనియర్ టిడిపి కార్యకర్త అయినటువంటి భోగ్యం రాములు ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబానికి నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ 50వేల రూపాయల ఆర్థిక సహాయమును అందజేశారు. ఈ సందర్భంగా వసంత అందించిన 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని భోగ్యం రాములు కుటుంబానికి టిడిపి నాయకులు వారి ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టపడే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే వసంత ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో
# ఉచిత మజ్జిగ పంపిణీ



నందిగామ,ఏప్రిల్,15,(మనం న్యూస్): పట్టణంలోని మెయిన్ రోడ్ సబ్ రిజిస్ట్రేషన్ అఫీసు ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమం జరిగింది దాతల సహకారం మరవలేనిదని,వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులు రామిరెడ్డి కోటిసూర్యం అన్నారు, ప్రతిరోజు కూలింగ్ వాటర్ దాత జగ్గయ్యపేట జ్యువెలరీ అధినేత వలిబోయిన తేజజ్ఞ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు వలిబోయిన బాలాజీ ధర్మపత్ని లక్ష్మి చింతలపాడు వాస్తవ్యులు వారి సహకారంతో నిర్వహించామని తెలిపారు.ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలకు మరింత మంది ముందుకు రావాలని రామిరెడ్డి కొటి సూర్యం అకాంక్షించారు. కార్యక్రమంలో గంటా కృష్ణా, పొంగులూరి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా సునీత



జగ్గయ్యపేట, ఏప్రిల్ 15 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జగ్గయ్యపేటకు చెందిన ఆచంట సునీత నియమితులయ్యారు. ఆచంట సునీత తెలుగుదేశం పార్టీలో ఫైర్ బ్రాండ్ గా పేరుపొందారు. ఆచంట సునీత పార్టీలో పట్టణం మహిళ అధ్యక్షురాలుగా జిల్లా ఉపాధ్యక్షురాలు గా, జిల్లా కోశాధికారిగా, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పది సంవత్సరాలు పార్టీ కి సేవలందించారు. రాష్ట్ర అంగన్వాడీ డ్వాక్రా అధ్యక్షురాలిగా ప్రస్తుతం సేవల అందిస్తున్నారు. తెలుగుదేశం పార్టీపై ఎవరు విమర్శలు చేసిన ఘాటైన పదజాలంతో విమర్శలను తిప్పి కొడుతూ సునీత పార్టీ లో బలమైన మహిళా నేతగా పేరుపొందారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పలు సందర్భాల్లో ప్రభుత్వ వైఫల్యాలను, పథకాలలోని లోపాలను ఎత్తిచూపుతూ ఘాటైన పదజాలంతో ఆచంట సునీత విమర్శలను చేశారు. తెలుగుదేశం పార్టీ బుధవారం ప్రకటించిన కార్యవర్గంలో ఆచంట సునీతకు రాష్ట్ర కార్యదర్శిగా పదవిని కేటాయించడం పట్ల జగ్గయ్యపేట నియోజకవర్గం లోని పార్టీ నేతలు కార్యకర్తలు, మహిళ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆచంట సునీత మాట్లాడుతూ పార్టీ ఉన్నతే తమ లక్ష్యమని పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత ఉధృతంగా రాష్ట్రస్థాయిలో ప్రజలకు చేరేలా కృషి చేస్తామన్నారు. తనను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ లకు ఆచంట సునీత కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో అవనిగడ్డ



- బీసీ కళాశాల వసతిగృహ విద్యార్థుల విజయదుందువి
- విద్యార్థులను అభినందించిన సంక్షేమ వసతి గృహ అధికారులు తోట నాగమణి

అవనిగడ్డ, ఏప్రిల్ 15( మనం న్యూస్ ): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో అవనిగడ్డ బిసి బాలికల కళాశాల సంక్షేమవసతి గృహ విద్యార్థి నులు 88.2 శాతం ప్రతిభ సాధించారు. బుధవారం ప్రభుత్వ విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో 971మార్కుల తో బెల్లంకొండ అమూల్య సీనియర్ బైపిసి విభాగంలో 971/1000 మార్కులతో ప్రతిభ కనబరిచింది. అదేవిధంగా ఎంపీసీ విభాగంలో సిహెచ్ పావని 876, మార్కులు,కొక్కిలిగడ్డ వైష్ణవి 866, మార్కులు, ఎన్. మేఘన 857 మార్కులు, మోకాశాలిని 84 మార్కులు తో ఉత్తీర్ణులు కాగా, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విభాగంలో మోకా రేణుక ఎంపీసీ లో 426 మార్కులతోను, సీఈసీలో ఎన్ శ్రీలత 428 మార్కులతో కొప్పరాతి గాయత్రి 405 మార్కులతో విజయ్ కేతనం ఎగరవేశారు.హాస్టల్లో జూనియర్, సీనియర్ ఇంటర్ కు సంబంధించి మొత్తం 64 మంది విద్యార్థులు హాజరుకాగా 56 మంది విద్యార్థులు మంచి మార్కులతో విజయం సాధించి 88. 2శాతం ఉత్తీర్ణత సాధించారు. బీసీ సంక్షేమ కళాశాల వసతి గృహంలో చదువుతూ తమ విద్యార్థినులుఉత్తమ ఫలితాలు సాదించడం పట్ల బాలికల సంక్షేమ శాఖ అధికారిణి టి నాగమణి విద్యార్థులను అభినందించారు. ఇదే స్పూర్తితో భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఇష్టమైన కోర్సులను ఎంపిక చేసుకుని భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులకు విద్య నభ్యసించిన వసతి గృహాలకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో విద్యార్థులు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.



# నందిగామలో కాకతీయ సిబియస్ఈ పాఠశాలకు రికార్డు ఫలితాలు



**నందిగామ,ఏప్రిల్, 15,(మనం న్యూస్):** పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (సిబిఎస్ఈ అనుబంధ పాఠశాల) 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి ఫలితాలలో, మొదటి బ్యాచ్లోనే రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు పట్టణంలోనే ప్రథమ స్థానం ( టౌన్ ఫస్ట్) సాధించడం విశేషంగా నిలిచింది.పరీక్షలకు హాజరైన మొత్తం 27 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించగా, అందులో 25 మంది విద్యార్థులు డిస్టింక్షన్ సాధించడం పాఠశాల విద్యా నాణ్యతకు నిదర్శనంగా నిలిచింది.వ్యక్తిగత ప్రతిభలో ఎం. ధనేష్ 469 మార్కులు (93.8%) సాధించి పట్టణంలో ప్రథమ స్థానం దక్కించుకున్నాడు. వై. పద్మిని 465 మార్కులు (93%)తో ద్వితీయ స్థానం, గూడే వరుణ్ కార్తిక్ 463 మార్కులు (92.6%)తో తృతీయ స్థానం పొందారు. గడుపూడి మోహన్ మురళి 456 మార్కులు, కిలారు చైత్ర 453 మార్కులతో ప్రతిభ కనబరిచారు. అదనంగా పలువురు విద్యార్థులు 90%కు పైగా మార్కులు సాధించడం గమనార్హం. ఈ ఫలితాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారానికి ప్రతిబింబమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ కాపా రవీంద్రనాథ్ , భారతీ ,డైరెక్టర్లు కాపా కార్తికేయ, కాపా సుష్మ మరియు ప్రిన్సిపాల్ సత్యమూర్తి విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి
# బహుమతులు ప్రధానం



**▸▸ బహుమతులు అందజేస్తున్న వినయ్,జ్యోతి బస్, కిరణ్**

**తాడేపల్లి, ఏప్రిల్ 15, మనం న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఉండవల్లి అంబేద్కర్ నగర్ లో క్రికెట్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ పోటీలలో రాయపూడి కిరణ్ టీమ్ విజయం సాధించింది. అలాగే చిన్నారులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు.పోటీలలో గెలుపొందిన వారికి గాదె వినయ్ కుమార్, దొప్పలపూడి జ్యోతి బస్, రాయపూడి కిరణ్ బహుమతులు ప్రధాన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలి. కుల, మత, భేదభావాలు లేకుండా అందరూ సమానంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంకురు ప్రశాంత్,చైతన్య, సంకూరు రవీంద్ర, వాసుపల్లి లోకేష్, పోకూరి కుమార్,తులిమెల్లి సుధీర్, బంకా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ నగర్ నుంచి ఉండవల్లి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# ఇంటర్ ఫలితాల్లో జగ్గయ్యపేట వాగ్దేవి విద్యార్థుల సంచలనం




**జగ్గయ్యపేట ఏప్రియల్ 15 మనం న్యూస్:** బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో జగ్గయ్యపేట వాగ్దేవి కళాశాల విద్యార్థులు సంచలన ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ , కరస్పాండెంట్ బుస్సా సరిత అకాడమిక్ డైరెక్టర్ జ్వలిత్ సాయి లహరి తెలిపారు. జూనియర్ ఇంటర్ సీఈసీ లో అనూష 494 మార్కుల తో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. జగ్గయ్యపేట విద్యారంగ చరిత్రలో నే మొట్టమొదటిసారిగా ఇంటర్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం వాగ్దేవి కే సాధ్యమైంది అని తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపీసీ లో అమృత వర్ష 443 మార్కులతో స్టేట్ 8 ర్యాంక్ మరియు టౌన్ ఫస్ట్ సాధించింది. జూనియర్ ఇంటర్ హెచ్ఇసిలో మమతా నాయుడు 472 మార్కులతో స్టేట్ థర్డ్ టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో దుర్గా కుమారి 460 మార్కులతో టౌన్ టాపర్ గా నిలిచింది.

సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో అరవింద్ 967 మార్కులు, సీనియర్ ఇంటర్ బైపిసి లో వర్షిత 947 మార్కులు, సీనియర్ ఇంటర్లో పాల్ 887 మార్కులతో టౌన్ టాపర్ గా నిలిచారు. ఇంటర్ నర్సింగ్ లో జి నవ్య 440 మార్కులతో, టౌన్ టాపర్గా నిలిచారు. ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందాన్ని కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ డాక్టర్ బుస్సా సురేష్, కరెస్పాండెంట్ బుస్సా సరిత, అకడమిక్ డైరెక్టర్ జ్వలిత్ సాయి లహరి అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో జే ఆర్ సి విద్యార్థుల విజయదుందుభి

**▸▸ పలు ర్యాంకులు విద్యార్థుల కైవసం**



**జగ్గయ్యపేట ఏప్రియల్ 15 మనం న్యూస్:** బుధవారం విడుదల అయిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో జే ఆర్ సి కాలేజీ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు . సీనియర్ ఇంటర్ ఎంపీసీగ్రూప్ లో 1000కి 988 మార్కులతో ఎస్.కె. అబూబకర్ సిద్ధిక్ టౌన్ ఫస్ట్ సాధించినాడు .సీనియర్ ఇంటర్ బైపిసిగ్రూప్ లో 1000 కి 977 మార్కులుతో టీవీ సిహెచ్ కృష్ణ హారిక టౌన్ ఫస్ట్ సాధిం చింది. సీనియర్ సీఏసీ గ్రూప్ లో 1000 కి 935మార్కులతో ఎస్.కె నహీదా కాలేజీ ఫస్ట్ సాధించినది సీనియర్ ఎం ఈ సి గ్రూప్ లో 1000కి 827 మార్కులతో ఎండి వసీమ్ కాలేజీ ఫస్ట్ సాధించినాడు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్ లో 470 కి 465 మార్కులతో ఆర్ వేద సంహిత టౌన్ ఫస్ట్ మరియు స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించినది .470 కి. 464 మార్కులతో పఠాన్ అబ్దుల్ కరీంఖాన్ మరియు కి.మనోజ్ టౌన్ సెకండ్ సాధించినారు. 470 కి 463 మార్కులతో కె.పావని , కె కుశ్వంత్ మరియు ఎం చరణ్ కుమార్ టౌన్ 3ఆర్ డి ర్యాంక్ సాధించారు 470 కి. 462 మార్కులతో సిహెచ్ . పవన్ కుమార్ మరియు కె. శ్రద్ధా టౌన్ ఫోర్త్ ర్యాంక్ సాధించారు. 470 కి 461 మార్కులతో ఎస్ కె రహాన్ టౌన్ 5 ర్యాంక్ సాధించారు. జూనియర్ బైపిసి గ్రూప్ లో 455 కి 434 మార్కులతో బి పూజ టౌన్ థర్డ్ సాధించినది .జూనియర్ ఇంటర్ ఎం ఇ సి గ్రూప్ లో 500 కి 477 మార్కులతో ఎస్ కె హుస్సేన్ టౌన్ ఫస్ట్ సాధించారు. జూనియర్ ఇంటర్ సీఈసీ గ్రూప్ లో 500 కి 482 మార్కులతో సిహెచ్ లహరి టౌన్ సెకండ్ సాధించినది మరియు 500 కి 480 మార్కులతో బి నందిని టౌన్ థర్డ్ సాధించినది. ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకి వారి తల్లిదండ్రులకి ఆధ్యాపక బృందానికి యాజమాన్యం శుభాకాంక్షలు తెలియచేసారు.

(గుంటూరు జిల్లా,మనం న్యూస్)

- ▸▸ శబ్ద కాలుష్యం చేస్తే వాహనాలు సీజ్
- ▸▸ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరిక
- ▸▸ మోడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసుల ఉక్కుపాదం - 100 బైక్లపై చర్యలు
- ▸▸ రూ. 1.04 లక్షల జరిమానా విధింపు.. సైలెన్సర్లు తొలగింపు
- ▸▸ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని వెల్లడి
- ▸▸ ఆకతాయిల బైక్ రేసింగ్లపై ప్రత్యేక నిఘా



# తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- **▸▸ గుంటూరు పశ్చిమలో పండుగ వాతావరణం**
- **▸▸ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద బాణా సంచా కాల్చి, స్వీట్లు తినిపించుకున్న పార్టీ నేతలు, అభిమానులు**



**గుంటూరు ఏప్రిల్ 15 (మనం ప్రతినిధి):** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నియమితులైన సందర్భంగా నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమితులవడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.పార్టీ పట్ల ఎమ్మెల్యే చూపుతున్న అంకితభావం, ప్రజాసేవలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేస్తున్న కృషి కారణంగానే ఈ గౌరవం దక్కిందని నేతలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరింతగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే గళ్ళా మాధవికి శుభాకాంక్షలు తెలిపారు.

# బహుముఖ ప్రజ్ఞ గుప్తా సొంతం



**గాంధీనగర్ ఏప్రిల్ 15 మనం న్యూస్:** న్యాయవాది గానే కాకుండా నాటక, నాట్య రంగాల్లో, మిమిక్రీ కళాకారుడిగా, 20 వేలకు పైగా సమావేశాల్లో ప్రసంగించి అయిదు ప్రపంచ రికార్డులు, ప్రభుత్వ గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవ ప్రశంసలు 5 సార్లు పొంది, వీటన్నిటికీ మించి సామాజిక సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ హోదాలలో నిర్వహించిన రంగస్థల, రేడియో,టీ వీ, సినీ రంగం లో నటించి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహా మనిషి డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా అని , అందుకే ఆయన కు ఉగాది పురస్కారం అందించడం జరిగిందని జే ఎన్ ఎస్ ఫౌండేషన్ అధ్యక్షురాలు నడికుదురు ఝాన్సీ, ఉపాధ్యక్షుడు ఎస్. బాజీ అన్నారు. సినీ సంగీత విభావరి లో భాగంగా హనుమంతరాయ గ్రంథాలయంలో వివిధ రంగాల ప్రముఖులకు పురస్కారాలు అందజేశారు. శాంతీ భాయ్, రజియా, ప్యారీ, శ్యాంధన్,పి. శ్రీనివాస్,సిరి మోక్ష, తదితరులు స్వీకరించారు, గుప్తా మాట్లాడుతూ కొన్ని సంస్థలు కళాకారులకు అవకాశం ఇచ్చినందుకు గాను ఎదురు రుసుము లాగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది కళాకారులు సైతం క్రమశిక్షణతో సరియైన శిక్షణ తీసుకొని, ప్రదర్శనలు ఇవ్వాలని సూచించారు.

# ప్రజల సహకారంతో ప్రజా సమస్యలపై పోరుకు సిపిఐ సిద్ధం



**గుంటూరు ఏప్రిల్ 15( మనం న్యూస్ ప్రతినిధి):** గడప గడపకు సిపిఐ కార్యక్రమం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గుంటూరు నగర సమితి పిలుపుమేరకు ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం బుధవారం సాయంత్రం 4:00గంటలకు గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద ప్రారంభమై, అక్కడి నుంచి ప్రధాన వీధుల మీదుగా ముందుకు సాగుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సాధారణ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటూ వారి సమస్యలు తెలుసు కోవడం జరిగింది . ప్రజా సమస్యలపై పార్టీ చేస్తున్న పోరాటాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. వ్యాపార వర్గాలు,కార్మికులు, సాధారణ ప్రజలు సానుకూలంగా స్పందించి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయ సహకారాలు అందించారు.ఎఈ కార్యక్రమంలో ఆటోరంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్,సిపిఐ నగర కమిటీ సభ్యులు మంగ శ్రీనివాసరావు, నగర సమితి సభ్యులు బాబర్, రాంప్రసాద్, జిజిహెచ్ ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ రఫీ, సెక్రటరీ సుబ్బారావు కమిటీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనలో పాల్గొనండి



- వాస్తవ వివరాలకు సహకరించండి
- గుంటూరు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్

గుంటూరు, ఏప్రిల్ 15 :( మనం న్యూస్ ప్రతినిధి)ః జనాభా గణనలో భాగంగా ప్రజలకు స్వీయ గణన (ఖ్ఛీజూజ ఉఃఖ్ఖ్ఛుట్బజీో్ఘ) సదుపాయం కల్పించడం జరిగిందని జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మతెలిపారు. స్వీయ గణన సదుపాయంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై వాస్తవ వివరాలు పొందుపరచుటకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ధృవీకరిస్తారని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్లైన్ పోర్టల్ (జ్టిఇటు//ట్ఛ.ఛ్ఝిఃటఋజౌరి.జీ) ద్వారా నమోదు చేసుకునేందుకు వీలుగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు 15 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ నిర్ణయించుకుని ఆ మేరకు జన గణనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 16వ తేదీన మంత్రులు, ఎమ్మెల్యేలు, పంచాయతీ రాజ్ ప్రతినిధులు,17వ తేదీనసచివాలయ సిబ్బంది, జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఇతర శాఖాధిపతుల కార్యాలయ సిబ్బంది, 18వ తేదీన ప్రముఖ వ్యక్తులు,క్రీడాకారులు, కళాకారుల వంటి వ్యక్తులు,19వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులు, 20వ తేదీన ఉపాధి హామీ పథకం కూలీలు, 21వ తేదీన అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, 22న కళాశాలలు, విశ్వవిద్యాలయ విద్యార్థులు 23న అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం లు నమోదు, 24న గిరిజన ప్రాంతాలు, వారపు సంతల వద్ద 25న పట్టణ ప్రాంతాల్లోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వృద్ధాశ్రమాలలో స్వీయ గణన26వ తేదీన ప్రజల్లో అవగాహన కోసం జిల్లా కేంద్రంలో 'సెన్సస్ 5 కె రన్' నిర్వహణ 27న పరిశ్రమలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల సిబ్బంది28న డ్వాక్రా సంఘాలకు రెండవ విడతగా స్వీయ నమోదు29న పోలీస్ సిబ్బందికి స్వీయ నమోదు ముగింపు రోజైన 30వ తేదీన ఉపాధి హామీ కూలీలకు రెండవ విడతగా ఈ స్వీయ గణన చేయాలని,ఈ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలనికలెక్టర్ కోరారు. జిల్లా వ్యాప్తంగా ఈ 15 రోజుల కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయం తోపనిచేయాలని సూచించారు.ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు కనీసం 10 నుండి 20 మంది వ్యక్తులు స్వీయ గణన చేసుకునేలా సిబ్బంది ప్రోత్సహించాలనీ పేర్కొన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలనీ సూచించారు. శాఖాధిపతులు తమ పరిధిలోని సిబ్బంది అందరూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం స్వీయ గణన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎటువంటి నిర్బంధం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో కీలకమైన ఈ జాతీయ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములు కావాలని, డిజిటల్ పద్ధతిలో తమ వివరాలను నమోదు చేసుకుని జనగణనను విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్,జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి,గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయంతో వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలి



గాంధీనగర్ ఏప్రిల్ 15 మనం న్యూస్ః భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు విజయవాడ డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా ముఖ్య అతిథిగా విచ్చేశారు. గౌరవ అతిథులుగా ఏడీఆర్ఎం ఇన్ఫ్రాస్ట్రక్చర్ పి.ఇ. ఎడ్విన్, ఏడీఆర్ఎం ఆపరేషన్స్ శ్రీనివాసరావు కొండ పాల్గొన్నారు.సీనియర్ డిపిఓ ప్రేమ్ కుమార్ లఖావత్ అతిథులకు స్వాగతం పలికి ప్రార్థనా గీతం, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అధికారులు సిబ్బంది పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మోహిత్ సోనాకియా మాట్లాడుతూ 'జ్ఞానాన్ని సాధికారతకు సాధనంగా మలిచిన గొప్ప న్యాయకోవిదుడు, ఆర్థికవేత్త డాక్టర్ అంబేద్కర్. ఆయన ఆశయాలైన సమానత్వం, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో విజయవాడ విభాగం ఎల్లప్పుడూ ముందుం టుంది. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులకు ఎలాంటి వివక్ష లేకుండా సేవలు అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి. భారత రైల్వేల సమగ్ర స్ఫూర్తిని కొనసాగిస్తూ, సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలి.' ఏడీఆర్ఎం పి.ఇ. ఎడ్విన్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ జీవితం పట్టుదలకు, విజ్ఞానానికి నిదర్శనమని, ఆయన చూపిన బాటలో నడవడమే ఆధునిక భారతానికి దిక్సూచి అని పేర్కొన్నారు.ఏడీఆర్ఎం శ్రీనివాసరావు కొండ మాట్లాడుతూ, నేటి 'ఫార్వర్డింగ్ సంస్కృతి' కంటే లోతైన విజ్ఞానాన్ని సముపార్జించడం ముఖ్యమని సూచించారు. అంబేద్కర్ తన వ్యక్తిగత గ్రంథాలయంలో 50,000 పుస్తకాలను కలిగి ఉండటం, ఆయన అపారమైన విద్యా క్రమశిక్షణకు నిదర్శనమని, ఆ జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలని సిబ్బందిని కోరారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు డీఆర్ఎం మోహిత్ సోనాకియా నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ యూనియన్లు, అసోసియేషన్ల సంఘ ప్రతినిధులు ఏడియస్ డేగల శ్రీనివాస్ ,సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబెర్స్ వి.బాలాజీ, సగుణకుమారి సి అండ్ డబ్ల్యూ హెడ్ క్వార్టర్స్ బ్రాంచ్ సెక్రటరీ సుకుమార్, ఓబీసీ డివిజనల్ సెక్రటరీ వరహాలు బాబు, యూనియన్ నాయకులు ఆర్ఎం లీల, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి బివి నాయక్ తదితరులు పాల్గొని బాబాసాహెబ్ వారసత్వాన్ని కొనియాడారు.

# నాణ్యమైన భోజనం ఇవ్వండి



- మధ్యాహ్న భోజన పథకం అమలుపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదు
- పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టీకరణ



(విజయవాడ,మనం న్యూస్)ః జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడలోని ఎల్బీఎస్ నగర్లోని పుచ్చలపల్లి సుందరయ్య నగరపాలక ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్.. ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానాలపై సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పోషక విలువలతో కూడి, ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం ఉందో లేదో చూశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మమేకమైన కలెక్టర్.. వారికి రోజూ అందుతున్న భోజనం రుచి, నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొన్ని సూచనలు స్వీకరించి, వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతం, విద్యా పురోగతిపై కీలక ప్రభావం చూపుతుందని పేర్కొన్న కలెక్టర్ లక్ష్మీశ ప్రతి పాఠశాలలో ఈ పథకం సమర్థవంతంగా అమలు కావాలని స్పష్టం చేశారు. ఏ చిన్న లోపం ఉన్నా సహించబోమని, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.



# రెండో రోజు అగ్ని వారోత్సవాలు



గుంటూరు ఏప్రిల్ 15( మనం ప్రతినిధి)ః అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన 15 ఏప్రిల్ 2026న గుంటూరు-1 అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఒక విస్తృత కార్యక్రమం నిర్వహించ బడింది.ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక సిబ్బంది కరపత్రాలు పంచడం, వాల్ పోస్టర్లు అంటించడం తో పాటు అవగాహన ర్యాలీ నిర్వహించారు.పెట్రోల్ బంకులు, రైల్వే స్టేషన్, గ్యాస్ గోడౌన్లు,మాల్స్, నాజ్ సెంటర్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే గుజ్జనగుండ్లలోని డి-మార్ట్ షాపింగ్ మాల్లో ప్రత్యేక డెమో కార్యక్రమం నిర్వహించి, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది మరియు షాపింగ్ చేస్తున్న ప్రజలకు అగ్ని ప్రమాదాలు, వాటిని నివారించే మార్గాలు, అగ్ని అనంతర చర్యలు మొదలైన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు-1 అగ్నిమాపక కేంద్రం అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీ కె. కృష్ణారెడ్డి ,వారి సిబ్బంది పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు అండగా బొండా సిద్ధార్థ



**పి 4 పథకం ద్వారా జీవనోపాధి సాధనాల పంపిణీ**

విజయవాడ సెంట్రల్, ఏప్రిల్ 15( మనం న్యూస్)ః బుధవారం ఉదయం సింగ్నగర్లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ. పేద మధ్యతరగతి చిరు వ్యాపారులకు ఆర్థిక స్థిరత్వం కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక ఈ కార్యక్రమంలో భాగంగా 59వ డివిజన్ సింగ్నగర్ కృష్ణ హోటల్ సెంటర్లో నివాసముంటున్న బస్సు వరప్రసాద్ కి రూ.30,000 విలువైన టిఫిన్ బండిని, అలాగే 61వ డివిజన్ ప్రకాష్ నగర్కు చెందిన గొట్టిపర్తి సరిత (రజక మహిళ) కి రూ.30,000 విలువైన ఇస్త్రీ బండిని పి 4 పథకం ద్వారా అందజేశారు. ఈ సహాయం ద్వారా ఇద్దరు లబ్ధిదారులు తమ స్వంత ఉపాధిని స్థిరపరుచుకుని, కుటుంబాలను గౌరవప్రదంగా పోషించుకునే అవకాశం పొందారు.ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ:- బస్సు వరప్రసాద్ చాలా కాలంగా అద్దె టిఫిన్ బండిపై ఆధారపడి రోజువారీ జీవనం సాగిస్తున్నారని, అద్దె చెల్లింపులు, ముడి సరుకుల ఖర్చులు, ఆదాయం తక్కువగా ఉండటం వంటి సమస్యలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. స్వంత టిఫిన్ బండి కలిగితే ఆదాయం పెరిగి కుటుంబ పరిస్థితి మెరుగుపడుతుందని వారు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుని ఆశ్రయించగా, వారి సమస్యను సానుకూలంగా పరిగణించి వెంటనే చర్యలు తీసుకుని ఈ సహాయం అందించామని తెలిపారు. ఇది కేవలం ఒక బండి ఇవ్వడం కాదు, ఒక కుటుంబానికి స్థిరమైన భవిష్యత్తును అందించడమే లక్ష్యమని అన్నారు.అలాగే గొట్టిపర్తి సరిత ప్రకాష్ నగర్లో ఇస్త్రీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని, విజయవాడలో సంభవించిన బుడమేరు వరదల సమయంలో ఆమె దుకాణం పూర్తిగా దెబ్బతిని జీవనోపాధి కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆర్థికంగా తిరిగి నిలబడలేని స్థితిలో ఉన్న ఆమెకు ఈ ఇస్త్రీ బండి అందించడం ద్వారా మళ్లీ స్వయం ఉపాధి మార్గంలో నిలబడేలా చేయడం జరిగిందని చెప్పారు. ఈ సహాయం ఆమె కుటుంబానికి కొత్త ఆశను నింపిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న పి -4 పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని తెలిపారు. సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు , తమతో పాటు బొండా రవితేజ అనేకమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, అవసరమైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ ప్రజాసేవలో ముందంజలో ఉన్నారని అన్నారు. ముస్లిం మైనార్టీ విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయాలు అందించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు తోడుగా నిలవడం వంటి సేవలను నిరంతరం కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.సెంట్రల్ పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తమ కృషి ఎప్పటికీ కొనసాగుతుందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని తక్షణమే పరిష్కారం చూపడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, డివిజన్ అధ్యక్షులు ఆకుల సూర్యప్రకాష్, బంగారు నాయుడు, బీసీ సెల్ జిల్లా నాయకులు మరక శ్రీనివాస్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి ఎస్.కె గౌసియా, దాసరి దుర్గారావు, బుదాల సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అభిమానులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతీ చెరువును అధునీకరిస్తాం



**నీటి నిల్వలకు అధిక ప్రాదాన్యత**

**జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ**

గుంటూరు, ఏప్రిల్ 15 : (మనం న్యూస్ ప్రతినిధి)ః 'జలధార - జలహారతి'క్రింద జిల్లాలో ఉన్న ప్రతి చెరువును గుర్తిస్తున్నామని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ నీటి బొట్టును ఒడిసి పట్టుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ చెరువును నీటితో నింపుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, ఉన్న చెరువులను గరిష్ట ప్రయోజనకారంగా మార్చుటకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జల వనరుల శాఖ,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ మాట్లాడుతూ 2027 మార్చి నాటికి రీ సర్వే పూర్తి చేయాలన్నారు. జలధార - జలహారతి కార్యక్రమం కింద నీరు నిలువ చేసే కార్యక్రమాలను చేపట్టాలని, భూగర్భ జలాలు పెంచాలని అన్నారు. అన్నమయ్య జిల్లాలో చేపట్టిన జలవనరుల సంరక్షణ కార్యక్రమాలను సందర్శించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి,డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి కుమారి, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, భూగర్భ జలాల శాఖ ఉప సంచాలకులు వందనం పాల్గొన్నారు.

# పూర్ణానందంపేట శ్రీ షిర్డీ సాయిబాబా ధ్యాన మందిరం 14వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు

విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 15 (మనం న్యూస్)ః స్థానిక పూర్ణానందంపేటలోని శ్రీ షిర్డీ సాయి సత్సంగ మండలి (రి) ఆధ్వర్యంలో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా ధ్యాన మందిరం 14వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ మంత్రి మరియు పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావుకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాయిబాబా చూపిన మార్గం సమాజానికి ఎంతో ఆదర్శనీయమని, శ్రద్ధ మరియు సబూరితో ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని కోరారు. పూర్ణానందంపేటలో సాయిబాబా ధ్యాన మందిరం 14 ఏళ్లుగా నిరంతర ఆధ్యాత్మిక సేవలు అందించడం సంతోషదాయకమని' పేర్కొన్నారు. విజయవాడ ప్రజలందరికీ బాబా వారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



# ఐక్యంగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకువెళదాం



**ఆత్మీయ సమావేశంలో ఎంపీ ఎమ్మెల్యేలతో తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ**

విజయవాడ తూర్పు ఏప్రిల్ 15 (మనం న్యూస్ః ఎన్టీఆర్ జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ ఐక్యంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వాన్ని, తెలుగుదేశం పార్టీని ప్రజలకు చేరువ చేద్దామని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు .తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పటమట అశోక్నగర్లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, అనూరాధ వారి గృహంలో ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెల్యేలతో ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. గద్దె దంపతులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరూ ఐక్యంగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకువెళ్ళాలని సూచించారు. 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటికే సూపర్సిక్స్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. తల్లికి వందనం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, డీఎస్సీ ప్రకటన, పీ-4 పథకాన్ని సమర్శవంతంగా అమలు చేస్తున్నామని, తాజాగా గ్రామాల్లో సైతం 'అన్న క్యాంటీన్ల'ను ప్రారంభించుకున్నామని చెప్పారు. అమరావతికి రాష్ట్ర రాజధానిగా పూర్తి స్థాయిలో చట్టబద్ధత కూడా కల్పించారని అన్నారు. ఇప్పటికే జిల్లాలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించుకుని ముందుకు వెళదామని అన్నారు. సమావేశం అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఎమ్మెల్యేలను సత్కరించారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు



గుంటూరు ఏప్రిల్ 15 (మనం న్యూస్ ప్రతినిధి)ః ఇంటర్ పరీక్షా ఫలితాలలో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో జూనియర్ బైపీసీ విభాగంలో భాష్యం మెడెక్స్ విద్యార్థి టి.దుర్గాగీతిక 455 మార్కులకుగానూ 452, రిషిక్ సాయి ప్రణవ్ 451, కె. తన్మయి సాయి 451, షేక్ సాదియా తబసుమ్ 451, కె. అస్మిత 451, ఎం. లక్ష్మీ సునంజన 451, వి.హెప్సిబాయి 451, ఎం.సోనియా 451 మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపీసీ విభాగంలో బి.సాయిహర్షిత 1000 మార్కులకుగాను 992 మార్కులు, డి. కృష్ణపూజిత 991, బి. పూజిత 990 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థి ఎన్. ఆశ్రేష 470 మార్కులకుగానూ 467 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో మొత్తం 641 మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో జి. విష్ణువర్ధన్, బి.సాయిసాత్విక్, జి.ఎన్.వి.పవన్ కుమార్, బి.దినేష్ కుమార్ లు 1000 మార్కులకుగానూ 990 మార్కులు సాధించారన్నారు. సీనియర్ విభాగంలో మొత్తం 363 మంది విద్యార్థులు 980కి పైగా మార్కులు సాధించారని రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాలు సాధించడానికి మా అత్యుత్తమ విద్యా ప్రణాళికలే కాకుండా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ లు అభినందించారు.

# భూగర్భ జలాల పెరుగుదలకు కృషి చేయాలి




జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, ఏప్రిల్ 15 (మనం న్యూస్)ః జిల్లాలో భూగర్భ జలాల పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలధార పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని తన చాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై కలెక్టర్లతో మాట్లాడారు. ప్రధానంగా, జల ధార జల హారతి కార్యాచరణ ప్రణాళిక, 22ఏ నిషేధిత భూములు, రీ సర్వే పురోగతి, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, భూగర్భ జలాల పెరుగుదలకు ఇప్పటినుంచే కార్యాచరణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల పంట పొలాల నుంచి వెళ్లే మురుగునీరు వృధా కాకుండా ఉండేందుకు చిన్న డ్రైనేజీలు, ప్రధాన డ్రైనేజీలలో రీఛార్జ్ షాఫ్టులు, పర్కులేషన్ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. దీనికోసం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో ప్రాంతాలను గుర్తించాలన్నారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఉన్న డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు, అవసరమైన మరమ్మతులు త్వరితగతిన పూర్తి పూర్తిచేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, బందరు ఆర్డీవో కే సాంబశివరావు, డ్వామా పీడీ శివప్రసాద్, డ్రైనేజీ ఈఈ కిరణ్ బాబు, భూగర్భ జల శాఖ ఏడీ బిందుశ్రీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సూర్యఘర్ ఉచిత బిజిలీ పథకానికి అంకురార్పణ

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 15( మనం న్యూస్)ః ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమ నియోజకవర్గంలో నీ 41 వ డివిజన్ ఔట్ ఏజెన్సీ లో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.. జెర్రిపోతు బేబీ హెలెన్ ఎస్సీ మహిళ ఇంటికి ఉచితంగా సోలార్ ప్యానెల్ ను అధికారులు అమర్చారు.. రెండు కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కల ప్యానెల్స్ ను బిగించారు.. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వినియోగదారులకు ఉచితంగా సోలార్ ప్యానెల్ అందచేయటం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం అని అధికారులు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 3,431 ఎస్సీ కుటుంబాలు ఉండగా అందులో 1434 కుటుంబాలు అర్హత పొందారని, వారందరికీ ఎమ్మెల్యే ఆదేశాలకు అనుగుణంగా సోలార్ ప్యానెల్ లు బిగిస్తామని అధికారులు తెలిపారు. ప్యానెల్ కు అయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయని తెలిపారు.. ఈ స్కీమ్ కింద నియోజకవర్గం లో సౌరీకరణ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్తానిక బాల బాలికలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఈఈ కొండలరావు, డిప్యూటీ ఈఈ స్టాలిన్ కుమార్, డీఈ కేవీఎస్ రామకృష్ణ , స్తానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.



# టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియామకంపై తాడేపల్లి పట్టణ టీడీపీ శ్రేణుల సంబరాలు, పార్టీకి నూతన ఉత్సాహం



తాడేపల్లి, ఏప్రిల్ 15, మనం న్యూస్ః తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పొలిట్ బ్యూరో, జాతీయ మరియు రాష్ట్ర కమిటీలను ప్రకటించగా, పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్గా మంత్రి నారా లోకేష్ నియమితులైన సందర్భంగా బుధవారం టీడీపీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. తాడేపల్లి పట్టణ టిడిపి ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని స్వీట్లు పంచుకుని, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని,యువ నాయకత్వానికి ఇది పెద్ద గుర్తింపని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ, నారా లోకేష్ కు లభించిన ఈ పదవి ఆయన కృషికి గుర్తింపని తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ యువతను ఆకర్షిస్తున్న నారా లోకేష్ భవిష్యత్లో మరిన్ని అత్యున్నత పదవులు అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిస్తూ, టీడీపీకి ఇది కొత్త దశ ప్రారంభమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని చూసి పార్టీలో జాయిన్ అవుతున్నారు

## సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 15 (మనం న్యూస్) బుధవారం సాయంత్రం బి ఆర్ టి ఎస్ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సమక్షంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. క్లస్టర్ ఇంచార్జి పరుచూరి శివ భార్గవ్, 1వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మల్లరాజు సాయి రామ్, టిఎన్ఎస్ఎఫ్ సెంట్రల్ నియోజకవర్గ సెక్రటరీ గౌతం చౌదరి ఆధ్వర్యంలో కొత్తగా చేరిన వారిని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పార్టీ కండువా కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు. పేద మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యల కారణంగా వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని ఆయన పేర్కొన్నారు. .తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ సాధారణ ప్రజల పక్షాన నిలబడే పార్టీగా కొనసాగుతుందని, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించబడుతుందని, వారి సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో సెంట్రల్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో :-పార్టీలో చేరిన వారి పేర్లు: ఆవల వెంకట నాగార్జున, భాస్కర్, నరేంద్ర, యుహన్, జాఫర్, రాజేష్, చందు, శివ, రామ్, రాంమూర్తి, మహమ్మద్, వెంకటేశ్వర రావు, ముత్యాలు.



# డ్రైన్లు రోడ్లు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన నగర కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ ఏప్రిల్ 15 (మనం న్యూస్ ప్రతినిధి) :** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని బృందావన్ గార్డెన్స్ , లక్ష్మీపురం మెయిన్ రోడ్ డ్రైన్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి జిఎంసి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం మెయిన్ రోడ్లలో జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనుల వేగవంతంపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బృందావన్ గార్డెన్స్ , లక్ష్మీపురం మెయిన్ రోడ్ డ్రైన్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరగక పోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్ ఇరువైపులా 2300 మీటర్ల డ్రైన్ నిర్మాణానికి గాను 1007 మీటర్లు పూర్తీ అయిందని, 23 కల్వర్ట్ లకు గాను 6 పూర్తీ చేశారన్నారు. లక్ష్మీపురం మెయిన్ రోడ్ లో 1155 మీటర్ల నిర్మాణానికిగాను 793 మీటర్ల నిర్మాణం పూర్తీ అయిందని, 8 కల్వర్ట్ లకు గాను 1 పూర్తీ అయిందన్నారు విద్యుత్ స్తంభాలు 23 షిఫ్ట్ చేయాల్సి ఉండగా, 12 షిఫ్ట్ చేశారని, మిగిలిన వాటిని త్వరగా షిఫ్ట్ చేయాలని ఆదేశించామన్నారు. పనులు పూర్తైన వెంటనే నిర్మాణ వ్యర్ధాలను తొలగించి, ప్రజల రాకపోకలకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ పనులు జరిగేప్పుడు సామాగ్రి రోడ్ల మీద కాకుండా పక్కగా పెట్టుకోవాలని కాంట్రాక్టర్ కి సూచించారన్నారు. పెండింగ్ విద్యుత్ స్తంభాలు వెంటనే షిఫ్ట్ చేయాలని ఆ శాఖ అధికారులకు, రోడ్ విస్తరణ ప్రభావిత భవన మార్కింగ్ క్లియర్ చేసి ఇంజినీరింగ్ వారికి అప్పగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్ డ్రైన్ 76 శాతం, లక్ష్మీపురం మెయిన్ డ్రైన్ 68శాతం నిర్మాణం పూర్తీ అయిందని, మిగిలిన పనిని యుద్ధ ప్రాతిపదికన పూర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టాభిపురం మెయిన్ రోడ్ లో అనుమతి లేకుండా సెంట్రల్ డివైడర్ పై ఏర్పాటు చేసిన ప్రకటనల లాలిపప్ లను తొలగించి, ఏర్పాటు చేసిన వారిపై భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని, సంబందిత ప్లానింగ్ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని, అలాగే నగరంలో ఓ విద్యా సంస్థ ఎటువంటి అనుమతులు లేకుండా జిఎంసి అధికారిక లోగోతో వారి స్వంత ప్రకటనల బోర్డ్ లు, బ్యానర్లు ఏర్పాటుపై సదరు సంస్థపై పోలీసు కేసు నమోదు చేయడంతో పాటు అపరాధ రుసుం విధించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపీ రెహ్మాన్, ఈఈలు కళ్యాణరావు, వేణుగోపాల్, డిఈఈలు వెంకటరమణ, సతీష్ కుమార్, ఇంజినీరింగ్, ప్రజారోగ్యాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# గోడ పత్రికలను ఆవిష్కరించిన ఏపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**విజయవాడ తూర్పు ఏప్రిల్ 15 (మనం న్యూస్):** విజయవాడ.విశాఖపట్నంలో నిర్వహించనున్న 3కె సమరసత మారథాన్ తిరుపతిలో నిర్వహించనున్న కబడ్డీ,వాలీ బాల్ గోడ పత్రికలను బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా నేతలను మాధవ్ అభినందించారు.ఎస్సీ మోర్చా రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలను అలుపెరగకుండా నిర్వహిస్తోంది అన్నారు మన ఊపిరిలో సమరసత.. మన పరుగులో జాతీయతను పెంపొందుతూ ఒక అడుగు సమరసత వైపు.. ప్రతి అడుగు ఐక్యత వైపు! 3కె రన్లో భాగస్వాములవ్వండి అని కోరుతూ కులం ఏదైనా, మతం ఏదైనా.. భారతీయులంతా ఒక్కటే అని చాటిచెప్పే సంకల్పమే ఈ 'సమరసత రన్' యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు తెలియజేశారు. శారీరక దృఢత్వం , మానసిక స్థైర్యానికి ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగ పడుతాయి అని తెలుపుతూ .ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల యొక్క ప్రతిభను గుర్తించి ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రోత్సాహం అందించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్నాం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార్ స్వామి మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ భాషా , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సర్వసిద్ధి రాజు , ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన నందిగామ ఏ.సి.పి. సి.హెచ్. శ్రీనివాసరావు

**విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 15 (మనం న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల భాగంగా. గన్నవరం సబ్ డివిజన్ నందు డి.ఎస్.పి.గా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్. శ్రీనివాసరావుని ఎన్టీఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ లోని నందిగామ డివిజన్ ఏ.సి.పి.గా బదిలీ అయినారు. ఈ నేపధ్యంలో సి.హెచ్. శ్రీనివాసరావు నందిగామ డివిజన్ లోని వారి కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అంధించినారు.



# అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబదిత అధికారులపై చర్యలు తప్పవు



**గుంటూరు నగరపాలక సంస్థ ఏప్రిల్ 15 (మనం న్యూస్ ప్రతినిధి):** విధుల్లో నిర్లక్ష్యంపై టిపిబిఓ సస్పెండ్, టిపిఓ, ఏసిపీలకు షోకాజ్ నోటీసులు జారీ...కమిషనర్ మయూర్ అశోక్ గుంటూరు నగరంలో అక్రమ, అనధికార నిర్మాణాలపై ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా తమ దృష్టికి వచ్చిన అనధికార కట్టడాలపై 98499 08391 కు తగిన వివరాలతో ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. ఏటుకూరు రోడ్లోని కమ్మ శేషయ్య గ్రౌండ్ ప్రాంతంలో బేస్మెంట్ మరియు లింటెల్ స్థాయిల వరకు అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ, అడ్డుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత క్షేత్ర స్థాయి అధికారి అయిన టిపిబిఓ (ఇంచార్జి) ఎస్కే రసూల్ ని విధుల నుండి సస్పెండ్, పర్యవేక్షణ అధికారులైన ఏసిపీ జకీరా, టిపిఓ శ్రీనివాసరావులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో అనధికార, అక్రమ కట్టడాలపై ఉపేక్షించేది లేదని, ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా అటువంటి వాటిని నిర్మాణ దశలోనే అడ్డుకొని, తొలగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. అయినప్పటికీ కొందరు అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లానింగ్ కార్యదర్శులు ప్రతి రోజు తమ సచివాలయం పరిధిలో పర్యటిస్తూ అనధికార, అక్రమ కట్టడాలు జరగకుండా చూడాలని, లేకుంటే వారే భాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పివిఎన్‌కు ఆహ్వానం



**విజయవాడ తూర్పు ఏప్రిల్ 15 (మనం న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీన్ మాధవ్ ని టీటీడీ ఢిల్లీ ఎల్ఏసీ (లోకల్ అడ్వైజరీ కమిటీ) ఛైర్మన్ వై. సుమంత్ రెడ్డి ఆహ్వానించారు.ఈ నెల 30వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయం లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవన్ ని సుమంత్ రెడ్డి, టీటీడీ అధికారులు కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.దేశ రాజధానిలో నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అమరావతిపై విషం చిమ్మితే రాష్ట్రంలో వైసిపి కనుమరుగు

- జగన్ తీరు 'ముత్యాలముగ్గు' సినిమాలో రావుగోపాలరావులా ఉంది
- జగన్ చుట్టూ చిడతల భజన బృందం. అంతా మావిగాన్ అంటూ రోత పలుకులు పలుకుతున్నారు.
- అమరావతి రాజధానిని జగన్ అపహాస్యం చేస్తున్నాడు
- విజయవాడ అభివృద్ధిని అడ్డుకున్నది నా గురించి మాట్లాడే వైసిపి నాయకులే
- బియ్యం మాఫియాకు అడ్డా గుణదలలో వైసిపి నాయకుడి దొడ్డే
- సుజనా చౌదరి నాకు రాజకీయ గురువు వంటి వారు
- సుజనా ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు నిరూపించకపోతే సాక్షిపై చట్టపరమైన చర్యలు తప్పవు
- కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు, నియోజకవర్గాల డీ లిమిటేషన్ బిల్లులు పెట్టే సమయంలో ఎంపీగా లోక్ సభలో ఉండటం నాకు గర్వంగా ఉంది
- తిరువూరు నియోజకవర్గంకు చెందిన టిడిపి నాయకుల శ్యావల దేవదత్, ఎనఆరఐ వల్లభనేని గిరిబాబులతో ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేవు
- తనపై వస్తున్న ఆరోపణలు అన్నీ అవాస్తవాలు
- విలేకరుల సమావేశంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని



విజయవాడ తూర్పు, ఏప్రిల్ 15 (మనం న్యూస్)ః మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైకాపా నాయకుల తీరుపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజధాని అమరావతిని 'మావిగన్' అని సంబోధిస్తూ జగన్ అపహాస్యం చేయడం ఆయన అహంకారానికి పరాకాష్ట అని విమర్శించారు . బుధవారం విజయవాడలోని గురునానక్ కాలనీలో గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలి 'ముత్యాలముగ్గు' సినిమాలో రావుగోపాలరావు పాత్రను తలపిస్తోందని, ఆయన ఏం మాట్లాడినా 'తానా అంటే తందానా' అనే చిడతల భజన బృందం చుట్టూ చేరిందని ఎద్దేవా చేశారు . అమరావతిని, ప్రజలను అవమానించేలా జగన్ నోటి వెంట వస్తున్న రోత పలుకులను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని హెచ్చరించారు . విజయవాడలో కార్పొరేటర్ గా కూడా గెలవలేని ఓ నాయకుడు తమపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని, గతంలో మీ తండ్రి తెలుగుదేశం పార్టీ గురించి, అమరావతి గురించి ఏం మాట్లాడారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని గుణదల వైసిపి నాయకుడికి హితవు పలికారు .విజయవాడ, గుంటూరు నగరాల అభివృద్ధికి అమరావతి ప్రాణాధారమని, కానీ గత ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేసిందని ఎంపీ విమర్శించారు . గుణదల ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని అడ్డుకుని ప్రజలకు ఇబ్బందులు కలిగించింది వైకాపా నాయకులేనని, తాము అధికారంలోకి వచ్చిన త్వరలోనే ఆ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు . నగరంలో బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నది ఎవరో అందరికీ తెలుసని, దమ్ముంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేటర్లను గెలిపించుకోవాలని సవాల్ విసిరారు .తిరువూరు నియోజకవర్గ అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వందల కోట్ల రూపాయలతో త్వరలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రాజెక్టులు ప్రారంభిస్తామని చిన్ని స్పష్టం చేశారు .తిరువూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ శ్యావల దేవదత్ నుంచి తాను డబ్బులు తీసుకున్నట్లు వస్తున్న ఆరోపణలను ఎంపీ శివనాథ్ ఆయన తీవ్రంగా ఖండించారు . గత ఎన్నికలకు ముందు నుంచే తిరువూరు ఇన్ఛార్జిగా దేవదత్ ఉన్నారని, దేవదత్ ప్రజలకు సేవ చేసేందుకు సొంత నిధులు ఖర్చు పెట్టారని ఆయనతో ఒక్క రూపాయి కూడా లావాదేవీ తనకు లేదన్నారు. కొందరు నాపై బురద జల్లేందుకు ఓ ఛానల్, ఓ పత్రిక ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారని, ఒకవేళ దేవదత్ నుంచి ఎవరైనా డబ్బులు తీసుకుంటే అది పాత ఎంపీ (కేశినేని నాని) అయి ఉండవచ్చని ఎద్దేవా చేశారు . ఎన్నికల సమయంలో పార్టీ విజయం కోసం కృషి చేసిన ఎన్ ఆర్ ఐ గిరితో కూడా తనకు ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేవని స్పష్టం చేశారు . తిరువూరులో గత ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యేల గెలుపు కోసం వల్లభనేని గిరి పనిచేశారని, ఆయనకు పార్టీ పరంగా సలహాలు ఇచ్చానే తప్ప ఒక్క రూపాయి కూడా తీసుకోలేదన్నారు. గత ఎన్నికలకు ముందు నుంచే నియోజకవర్గ వ్యాప్తంగా నా సొంత డబ్బుతో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టానని, ఒకరి దగ్గర డబ్బులు తీసుకోవాల్సిన అవసరం నాకు ఉండదని స్పష్టం చేశారు. తన ఆసుపత్రి ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని దేవదత్ ఒకసారి తన వద్దకు వచ్చి చెప్తే తాను కూడా ఆర్థిక సహాయం చేస్తానని చెప్పానే తప్ప ఒక్క రూపాయి తీసుకోలేదన్నారు. వైకాపా పత్రిక 'సాక్షి' నిరంతరం అబద్ధపు వార్తలతో తనపై విషం చిమ్ముతోందని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు . తన రాజకీయ గురువు, మార్గదర్శి అయిన కేంద్ర మంత్రి సుజనా చౌదరి ఫోన్ను తాను ట్యాప్ చేసినట్లు రాసిన వార్తలో కనీసం నిజం లేదన్నారు . దీనిపై ఇప్పటికే సాక్షి పత్రికపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేశామని, ధైర్యముంటే ఆధారాలు బయటపెట్టాలని సాక్షి యాజమాన్యంను సవాల్ చేశారు.అమరావతి చట్టబద్దత బిల్లుతో పాటుగా పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్న మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లుల సమయంలో తాను ఎంపీగా ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మహిళాభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని, ఆ క్రమంలోనే మహిళా బిల్లును ప్రవేశ పెడుతున్నారన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో యువనేత నారా లోకేష్ నాయకత్వంలో 2047 నాటికి 'వికసిత ఆంధ్రప్రదేశ' సాధనే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు .

# డ్రగ్స్ పై దండయాత్ర 2.0 తొమ్మిదవ రోజు విస్తృత తనిఖీలు




**ముఖ్య అతిధులుగా హాజరయిన నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 15( మనం న్యూస్)ః ఈ విస్తృత తనిఖీలలో బాగంగా పశ్చిమ డివిజన్ పరిదిలో మత్తు పధార్ధా ల అలవాటు పడిన వారిని గుర్తిచడం కోసం మెడికల్ కిట్స్ లతో తనిఖీలలు.180 మందిని అనుమానీతులను తనిఖీ చేయగా 11 మందిని గుర్తించడం జరిగింది.ఈ క్రమంలో సుజనా ఫౌండేషన్ ద్వారా 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేయడం జరిగింది. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ మరియు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో జీరో టాలరెన్స్ టూ డ్రగ్స్ అనే నినాధంతో యువతను డ్రగ్స్ ముప్పు నుండి దూరం చేయడం మరియు సమాజాన్ని మత్తు పదార్ధాల నుండి పూర్తిగా దూరం చేయడమే లక్ష్యంగా 34 రోజులపాటు 550 కిలో మీటర్ల 5 గురు మహిళా సిబ్బంది సైకిల్ యాత్ర చేస్తూ ప్రజల్లో డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలపై విస్తృత అవగాహన కల్పించడం జరిగింది.ఈ నేపధ్యంలో అవగాహన తరువాత కార్యాచరణలో బాగంగా పరీక్ష చేద్దాం - మత్తును వదిలిద్దాం అనే నినాధంతో ఈ డ్రగ్స్ పై దండయాత్ర 2.0 కర్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.దీనిలో బాగంగా పోలీస్ కమిషనరేట్ పరిదిలో 149 హాట్ స్పాట్స్ లను గుర్తించడం జరిగింది. ఈ 149 హాట్ స్పాట్స్ లలో 30 రోజుల పాటు 3000 డ్రగ్స్ టెస్ట్ కిట్స్ ద్వారా రోజుకు 100 మంది చొప్పున అనుమానితులకు డ్రగ్స్ టెస్ట్ చేయడం జరుగుతుంది, స్వచ్చందంగా వచ్చి తనిఖీ చేసుకున్న వారిలో పాజిటివ్ వస్తే వారిని అడిక్షన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీజీ మహిళా కళాశాల గ్రౌండ్ నందు పోలీస్ మరియు సుజనా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారికి మూత్ర పరీక్షలు నిర్వహించగా 11 మంది మాధక ద్రవ్యాల అలవాటు ఉన్నట్లు సేవించినట్లు గుర్తిచడం జరిగింది. వీరిని డీ అడిక్షన్ సెంటర్ కు పంపడం జరుగుతుంది. మరల వీరిని తనిఖీ చేసిన సమయంలో కూడా వీరికి పాజిటివ్ వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందిఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు మాట్లాడుతూ. పోలీస్ శాఖతో కలిసి డ్రగ్స్ పై దండయాత్ర2.0 కార్యక్రమానికి సహకరిస్తున్న సృజనా ఫౌండేషన్ వారికి ధన్యవాదములు. 5గురు మహిళా సిబ్బందితో 34 రోజులపాటు 550 కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కుతూ డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం నిర్వహించి డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి ప్రజల్లో చైతన్యం కల్పించడం జరిగింది. దీని ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అవగాహన అనంతరం కార్యాచరణ చేయాలనే ఉద్దేశంతో డ్రగ్స్ పై దండయాత్ర 2.0 కార్యక్రమం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ముందుగా 3000 మందికి తనిఖీ చేయాలనుకున్నాము వాటిని 10 వేలకు పెంచేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో నగరంలో చెడు నడత కలిగిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేయడం జరుగుతుంది.పాజిటివ్ వచ్చిన వారికి రిహాబ్లిటేషన్ ఒక వైపున, డీ అడిక్షన్ సెంటర్ కు పంపడం, వారిని క్లోజ్ గా మానిటర్ చేస్తూ వారిపై తగిన చర్యలు చేపట్టే విధంగా చేస్తున్నాము. త్వరలో ప్రతి కళాశాల మరియు స్కూల్ లలో 3.0 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇది ప్రజలనుంచి కూడా మంచి స్పందన వస్తుంది. పశ్చిమ పశ్చిమ ఎమ్మెల్యే సుజన చౌదరి చౌదరి మాట్లాడుతూ.నేటి బాలలే రేపటి భావితరాల పౌరులు. యువతను మంచి మార్గంలో నడపాలనే ఉద్దేశంతో మరియు నగరంలో డ్రగ్స్ ను లక్ష్యంగా చేసుకుని పోలీస్ కమిషనర్ మంచి కార్యక్రమాన్ని చెప్పట్టారు. ఒక్క అవగాహన మాత్రమే కాకుండా కార్యాచరణ కూడా చేస్తున్నారు. ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకురావాలి, అదేవిధంగా అలవాటు పడిన వారిని పూర్తిగా మన్పించేవిధంగా చర్యలు చేపట్టాలి దానికోసం మా సుజనా ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు.యువతను మాధక ద్రవ్యాల వినియోగ అలవాట్ల నుండి దూరం చేసి వారిని సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడే వ్యక్తులుగా తీర్చి దిద్దాడానికి పోలీస్ శాఖ ఈ భగీరధ ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, జనసేన పార్టీ ఇన్ చార్జ్ ఉదయభాను. శ్రీరామ్, ఎ.డి.సి.పి. శ్రీ రామ కృష్ణ, పశ్చిమ ఏ.సి.పి. దుర్గారావు ఇన్స్పెక్టర్లు గుణారామ్ , చిన్న కొండలరావు, ఉమా మహేశ్వర రావు. సుబ్రమణ్యం. పార్టీల కార్యకర్తలు, ఎస్.ఐ., సిబ్బంది పాల్గొన్నారు.



# వాహనదారులకు 'క్లిప్ యువర్ హెల్మెట్ ఫర్ సేఫ్ జర్నీ ' అనే నినాదంతో హెల్మెట్ వినియోగం పై అవగాహన కల్పిస్తున్న ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ పోలీసులు



విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 15 (మనం న్యూస్)ః నగరంలో రోడ్డు భద్రతను పెంపొందించడానికి మరియు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షేక్ షిరిన్ బేగం, డి.సి.పి. నక్కా సూర్యచంద్ర రావు సూచనల మేరకు ట్రాఫిక్ ఏ.సి.పి., ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి నగరంలోని వివిధ ప్రదేశాలలో "క్లిప్ యువర్ హెల్మెట్ ఫర్ సేఫ్ జర్నీ ' అనే నినాదంతో వాహనదారులకు మోటారు వాహన చట్టాలపై మరియు హెల్మెట్ ధరించడంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఏ.సి.పి.శ్రీ పావన్ కుమార్ పర్యవేక్షణలో నాల్గవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణ బాబు వారి సిబ్బందితో కలిసి వొల్వో జంక్షన్ వద్ద వాహనధారులను తనిఖీ చేసి హెల్మెట్ పెట్టుకున్నారా, దానికి సంబంధించిన క్లిప్ పెట్టుకున్నారా అని తనిఖీ చేయడం జరిగింది. అదే విధంగా ఒన్ ట్రాఫిక్ ఏ.సి.పి. రామచంద్ర రావు పర్యవేక్షణలో ఒకటవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర రావు వారి సిబ్బందితో కలిసి ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని రథం సెంటర్ సమీపంలో వాహనధారులను తనిఖీ చేసి హెల్మెట్ మరియు దానికి ఉండే క్లిప్ యొక్క అవశ్యకతను తెలుపుతూ అవగాహన కల్పించడం జరిగింది.ఈ క్రమంలో రెండవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు వారి సిబ్బందితో కలిసి బందర్ రోడ్డులోని పాత పి.సి.ఆర్.జంక్షన్ వద్ద వాహనదారులకు హెల్మెట్ మరియు దానికి ఉండే క్లిప్ యొక్క అవశ్యకతను తెలుపుతూ అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా హెల్మెట్ పెట్టుకుని దానికి సంబంధించిన క్లిప్ పెట్టుకోకపోతే ఏదైనా ప్రమాదం జరిగినపుడు హెల్మెట్ కిందకు జారి పడిపోతుందని, దానివలన హెల్మెట్ పెట్టుకున్న గాని ప్రమాదాల బారిన పడుతున్నారని ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించడమైనది. హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడుపుతున్నప్పుడు మనం హెల్మెట్ ను క్లిప్పు బిగించి పూర్తిగా పెట్టుకోవాలని తద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉంటామని, దీని ద్వారా మన కుటుంబాలకు ఎటువంటి శోకం కలిగించకుండా గమ్యస్థానాలకు చేరుతామని తెలిపారు.హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారిపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రతి రెండు చక్రాల వాహనదారుడు తన భద్రతతో పాటు తన కుటుంబ సభ్యుల కోసం కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సందేశం:హెల్మెట్ ధరించండి - సురక్షితంగా ప్రయాణించండి - మీ ప్రాణాలను కాపాడుకోండి.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే బోండా ఉమాకి అభినందనలు వెల్లువ



విజయవాడ సెంటర్ ఏప్రిల్ 15 (మనం న్యూస్ )ః బుధవారం సాయంత్రం బి ఆర్ టి ఎస్ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ని 64 డివిజన్ అధ్యక్షుడు కే రవికుమార్ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు బొండా ఉమా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్యాలయం ప్రాంగణం సందడి వాతావరణంలో మార్మోగింది. నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలు అర్పించి బొండా ఉమామహేశ్వరరావు ని సన్మానించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆయనకు వచ్చిన బాధ్యతలపై అందరూ ఆనందం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతలను ప్రజల ఆశయాలకు అనుగుణంగా నెరవేర్చేందుకు కృషి చేస్తానని, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మరింత శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఇప్పటి వరకు పార్టీ తనపై ఉంచిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించినట్లు, ఇకపై రాష్ట్ర స్థాయిలో కూడా అదే నిబద్ధతతో పని చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత మంది మద్దతు సంపాదించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బొండా ఉమామహేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గంటా రామకృష్ణ కి దళితరత్న బిరుదును ప్రధానం చేసిన తెలంగాణ ప్రభుత్వం



విజయవాడ తూర్పు ఏప్రిల్ 15 (మనం న్యూస్)ః ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ అత్యంత వెనుకబడిన ఉపకులాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గంటా రామకృష్ణకి 135 వ డా' బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం 'దళితరత్న' బిరుదు తో సత్కరించింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి దళిత ఉపకులాల సమస్యల పైన దళిత సాహిత్యం అంబేద్కర్ భావజాల స్ఫూర్తిని ఆలోచనలను ప్రజాక్షేత్రం లో తీసుకెళ్లడంలో తీవ్రమైన కృషి చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ బైరి వెంకటేశం ఆయన ప్రతిభను గుర్తించి తెలంగాణ ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంటా రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం స్ఫూర్తి తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాలకు ప్రభుత్వం నుండి ఏవిధమైన ప్రాతినిధ్యం లేదని, కుల సర్టిఫికెట్ మంజూరు లో తీవ్రమైన జాప్యం చేయడం ప్రభుత్వం నుండి ఎస్సీ ఉప కులాలకు న్యాయంగా రావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు కోసం తీవ్రంగా కృషిచేస్తానని తెలిపారు.దళిత రత్న అవార్డు అందచేసిన తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో అంత్యత వెనుక బడిన ఎస్సీ ఉపకులాల సమస్యలపై ఉద్యమం చేస్తున్న బైరి వెంకటేశం కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెట్టండి

**కలెక్టర్ బాలాజీ**



మచిలీపట్నం ఏప్రిల్ 15,(మనం న్యూస్)ః చదువులో వెనుకబడిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దగ్గరుండి చదువు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు గట్టి పునాది వేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వాలంటీర్లకు సూచించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి విద్యాధికారులు, క్షేత్రస్థాయిలోని రెండో దశ వాలంటీర్లతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బోధించవలసిన విషయాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రేరణాత్మకమైన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాను పాఠశాలలు సందర్శించినపుడు చాలామంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యం లేనట్లు గుర్తించామన్నారు. అటువంటి చదువులో వెనుకబడిన విద్యార్థులను తాను పిలిచి దగ్గరుండి కూడికలు, తీసివేతలు చేయమని చెప్పి వారు చేస్తున్న తప్పులను గమనించి ఎలా చేయాలో సరిచేసి చెప్పడంతో ఆ విద్యార్థులు కేవలం 45 నిమిషాలలో బాగా నేర్చుకోగలిగారన్నారు.ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు తనకు అప్పగించిన అంశాలపై చెప్పుకుంటూ పోతారని వాటిలో ప్రశ్నలు వేసినపుడు ముందున్న తెలివిగల విద్యార్థులు సరిగా చెప్పడంతో అందరూ నేర్చుకున్నారని భావనలో ఉంటారన్నారు కొంతమంది విద్యార్థులు అవి అర్థం కాక చదువులో వెనకబడిపోతుంటారన్నారు. చదువులో వెనుకబడిన 3 వ తరగతి లోపు విద్యార్థులకు తమ వంతుగా విద్యను నేర్పే విషయమై పిలుపునిస్తే మొదటి దశలో 1800 మంది దాకా స్వచ్ఛందంగా వాలంటీర్లు ముందుకు వచ్చారన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సర్వ శిక్ష ఏపీసి కుమిదిని సింగ్, డిఈఒ సుబ్బారావు, ఉప విద్యాధికారులు, ఎంఈఒ లు, ప్రధానోపాధ్యాయులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం మోపిదేవి మండలం లో సుడిగాలి పర్యటన చేశారు మండలంలోని పెద్దప్రోలు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను స్వయంగా పరిశీలించారు అనంతరం సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు.మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న పలు వైద్య సేవల గురించి పలువురు రోగులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాలికల వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బాలాజీ..

- (మచిలీపట్నం, మనం న్యూస్)